నాగులపంచమి వేడుకలు

- భక్తులతో సందడిగా మారిన ఆలయాలు
- పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్న మహిళలు

భైంసారూరల్: జిల్లావ్యాప్తంగా నాగులపంచమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. భైంసాలోని బాగుబాయి గుట్టపై ఉన్న సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. డిగ్రీ కళాశాల సమీపంలో పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. మండలంలోని మాంజ్రి, సుంక్లి, వానల్‌పాడ్, చుచుంద్, కామోల్, ఖథ్‌గాంతోపాటు ఆయాల్లో భక్తులు నాగదేవతలకు పూజలుచేశారు. మాంజ్రి సమీపంలో బోకర్–నాందేడ్ జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న నాగదేవత ఆలయంలో సందడి నెలకొంది. ఇబ్బందులు రాకుండా ఆలయ కమిటీ సభ్యులు, పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.
కడెం: మండలంలోని కడెం, కొండుకూర్, పాండ్వపూర్, లింగాపూర్ తదితర గ్రామాల్లో నాగులపంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.
లక్ష్మణచాంద/సోన్/ఖానాపూర్/ముధోల్/కుభీర్: మండలంలోని అన్ని గ్రామాల్లో భక్తులు పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు.
సారంగపూర్: మండలంలోని ప్యారమూర్, సాయినగర్ సాయిబాబా, అడెల్లి మహాపోచమ్మ నాగదేవత ఆలయాల్లో మహిళలు ప్రత్యేక పూజలు చేశారు.
తానూరు: మండల కేంద్రంతోపాటు ఎల్వి, బోరిగాం గ్రామాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.
లోకేశ్వరం: మండలం కేంద్రంలోని శివాలయంతోపాటు ధర్మోరా, పంచగుడి, గడ్‌చాంద, పిప్రి, కన్కపూర్, రాయపూర్‌కాండ్లీ తదితర గ్రామాల్లో నాగుల పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.


భైంసారూరల్: మాంజ్రి ఆలయం ఎదుట భక్తుల క్యూలైన్

దస్తురాబాద్: మండలంలోని మున్యాల, బుట్టపూర్, రేవోజీపేట, దస్తురాబాద్, భూత్కూర్ తదితర గ్రామాల్లో నాగులపంచమి నిర్వహించారు. గొడిసీర్యాల పరిధిలోని గోండుగూడ రాజరాజేశ్వర ఆలయంలో మహారాష్ట్ర బీజేపీ ఎమ్మెల్యే తుషార్ రాథోడ్, మాజీ ఎంపీ బీజేపీ నాయకుడు రాథోడ్ రమేశ్ పాల్గొని పూజలు చేశారు.
దిలావర్‌పూర్: మండల కేంద్రంతోపాటు మాడేగాం, గుండంపల్లి, సిర్గాపూర్ తదితర గ్రామాల్లో నాగుల పంచమి వేడుకలు నిర్వహించారు. దిలావర్‌పూర్ నాగదేవత ఆలయం వద్ద అనువంశిక పూజారులు పూజలు నిర్వహించగా భక్తులు తరలివచ్చారు.
కుంటాల: మండలంలోని ఓలా, కుంటాల, కల్లూర్, అందాకూర్, లింబా(కె), లింబా(బి), విట్టాపూర్ తదితర గ్రామాల్లో నాగులపంచమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. వెంకూర్ పెద్దమ్మ ఆలయంలో పుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు.

వెండి కిరీటం బహూకరణ

కుంటాల: ఓలా శివాలయం, సూర్యాపూర్ రాజరాజేశ్వరాలయం, కుంటాల శ్రీ ఉమామహేశ్వర, మహాదేవుని ఆలయాల్లో తొలి శ్రావణ సోమవారం భక్తుల సందడి నెలకొంది. ఉమామహేశ్వర ఆలయంలో కదార్లహరిప్రసాద్, రాజరాజేశ్వర ఆలయంలో తుంగ సురేశ్ అన్నదానం చేశారు. కుంటాలకు చెందిన చిప్ప రాధిక–సంజీవ్ దంపతులు ఉమామహేశ్వరుడికి రూ.21వేల విలువైన వెండి కిరీటం బహూకరించారు.
తానూరు: మండలంలోని బోరిగాం గ్రామ సమీపంలో ఉన్న మహాదేవుడి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షులు చంద్రకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.


లక్ష్మణచాందలో పాలు పోస్తున్న మహిళలు


ముధోల్‌లో పూజలు నిర్వహిస్తున్న భక్తులు


సోన్: న్యూబొప్పారంలో


కుభీర్‌లో..

క్లుప్తంగా

'యాదవ యుద్ధభేరికి తరలిరండి'

కుభీర్: హైదరాబాద్‌లో ఈనెల 25న శుక్రవారం నిర్వహించే యాదవ యుద్ధభేరి సభకు యాదవులు తరలిరావాలని ఆ సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు యుద్ధభేరి సభ పోస్టర్‌ను సోమవారం కుభీర్‌లో ఆవిష్కరించి మాట్లాడారు. గొర్రెల కమిటీ మండలాధ్యక్షుడు కందుర్ సాయినాథ్, కుభీర్ యాదవ సంఘం అధ్యక్షుడు ఉప్పు దత్తాత్రి, కనకయ్య తదితరులు ఉన్నారు.

రాగితీగ ఎత్తుకెళ్లిన దొంగలు

ఖానాపూర్: మండలంలోని బీర్నంది గ్రామంలో 63కేవీఏ సామర్థ్యం కల్గిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసి అందులోని రాగి తీగను ఎత్తుకెళ్లినట్లు ఏఈ తిరుపతి తెలిపారు. ట్రాన్స్‌పార్మర్లు ధ్వంసమైతే తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

తాగునీటి కోసం ఆందోళన

ఖానాపూర్: తమకు నాలుగురోజులుగా తాగునీరు సరఫరా చేయడం లేదని మండలంలోని బావాపూర్(కె) గ్రామస్తులు సోమవారం ఆందోళన చేశారు. తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో 40 కుటుంబాలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాయని వాపోయారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమస్య పరిష్కరించాలని వేడుకున్నారు. రాజు, రాజన్న, పెద్దవ్వ, పద్మ, లచ్చవ్వ తదితరులు ఉన్నారు.

చైర్‌పర్సన్‌ను కలిసిన డీఎం

నిర్మల్‌టౌన్: నిర్మల్ ఆర్టీసీ డిపో మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రతిమారెడ్డి సోమవారం జెడ్పీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి–రాంకిషన్‌రెడ్డిని వారి జిల్లాకేంద్రంలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలమొక్క అందజేశారు. ఆర్టీసీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. వారి వెంట ఆర్టీసీ సిబ్బంది ఉన్నారు.

ఐఎఫ్‌ఎస్ అధికారుల పర్యటన


వివరాలు తెలుసుకుంటున్న అధికారులు

పెంబి: మండలంలోని మోరోన్‌పరుపు నుంచి కోసగుట్ట గ్రామం వరకు ఏర్పాటు చేసే బీటీ రోడ్డు మార్గం ఐఎఫ్‌ఎస్ అధికారులు పరిశీలించారు. ఇటీవల ఆర్అండ్‌బీ అధికారులు బీటీ రోడ్డు అనుమతుల కోసం అటవీశాఖకు పంపగా.. సోమవారం ఐఎఫ్‌ఎస్ బృందం అటవీమార్గంలో మట్టి రోడ్డును పరిశీలించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌ఎస్ డైరెక్టర్, గ్రీన్ ఫౌండేషన్ సభ్యులు, ఎన్‌టీడబ్లూ సభ్యులు ఆర్‌కే సుంగూర్, ఐఎఫ్‌ఎస్ డీజీ మంజునాథ్, ఐఎఫ్‌ఎస్ ఏఐజీ హరిని, శాస్త్రవేత్త అంబాజీ, ఎన్‌టీసీఏ కౌశిక్, ఎఫ్‌ఆర్‌వో రామకృష్ణ, అటవీ సిబ్బంది ఉన్నారు.

నాయక్‌పోడ్ సంఘం రాష్ట్ర కోశాధికారిగా నర్సన్న



లోకేశ్వరం: మండలంలోని పుస్పూర్ గ్రామ సర్పంచ్ సంగెం నర్సన్న ఆదివాసీ నాయక్‌పోడ్ సంఘం రాష్ట్ర కోశాధికారిగా ఎన్నికయ్యారు. భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలోని సిద్ధేశ్వర కల్యాణ మండపంలో నిర్వహించిన సంఘం ఎన్నికల్లో రాష్ట్ర కోశాధికారిగా నర్సన్నను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నర్సన్న మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

పెంబి: మండలంలోని షెట్‌పల్లి ఎల్‌సీఐఎఫ్ ద్వారా మంజూరైన నిత్యావసర సరుకులను సోమవారం ఖానాపూర్ లయన్స్‌క్లబ్ అన్నదాత ఆధ్వర్యంలో మండలంలోని జంగుగూడ, సత్తుగూడ, రాంగూడ, యాపల్‌గూడ గ్రామాల్లోని పేద కుటుంబాలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ గట్టమనేని బాబురావు, లయన్స్ క్లబ్ ఆఫ్ ఖానాపూర్ అన్నదాత అధ్యక్షుడు వెంకటస్వామి, క్లబ్ సభ్యులు లక్ష్మి, శ్రీనివాస్, అమర్‌నాథ్, బసవేశ్వర్, భూపతిరావు ఉన్నారు.

'పోలీసులపై చర్యలు తీసుకోండి'

ఖానాపూర్: హైదరాబాద్‌లోని ఎల్‌బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గిరిజన మహిళపై దాడి చేసిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావు, లంబాడా హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గోవింద్‌నాయక్ డిమాండ్ చేశారు. పట్టణంలో సోమవారం ఖానాపూర్‌లోని జగన్నాథ్‌రావు చౌరస్తాలో లంబాడా జేఏసీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.భూక్య కిషన్‌నాయక్, రాజేశ్వర్, రామునాయక్, నెహ్రూనాయక్, రవీందర్‌నాయక్ తదితరులు ఉన్నారు.
కడెం: హైదరాబాద్ ఎల్బీనగర్‌లో గిరిజన మహిళను కొట్టిన పోలిసులను కఠినంగా శిక్షించాలని ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర కార్యదర్శి భూక్య కిషన్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

కాంగ్రెస్ గూటికి కిరణ్


రేవంత్‌రెడ్డి సమక్షంలో చేరుతున్న కిరణ్

భైంసా: ముధోల్ నియోజకవర్గంలోని నిగ్వా గ్రామానికి చెందిన డాక్టర్ కిరణ్ సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో కిరణ్ తన అనుచరులతో కాంగ్రెస్‌లో చేరగా టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కిరణ్ నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ గుర్తింపు తెచ్చుకున్నారు. బీఆర్‌ఎస్ వైఫల్యాలను ఎండగట్టి.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

ఖానాపూర్: హైదరాబాద్‌లో మాజీ జెడ్పీటీసీ భక్షినాయక్ సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. రేవంత్‌రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. డీసీసీ అధ్యక్షులు శ్రీహరిరావు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు, భవాని, దేవేందర్‌రెడ్డి, గంగమ్మ, అనిల్, సంతోశ్, అజయ్ ఉన్నారు.

పీజీ కళాశాల ప్రారంభించండి

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని పీజీ కళాశాలను పునఃప్రారంభించాలని.. లేకుంటే మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి కార్యాలయం ముట్టడిస్తామని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి అరవింద్ హెచ్చరించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు నవీన్, ఉపాధ్యక్షుడు పరమేశ్వర్, సభ్యులు ప్రతాప్, ఉదయ్, చరణ్, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

మహనీయుల త్యాగాలు మరువలేనివి

- కలెక్టర్ వరుణ్‌రెడ్డి

నిర్మల్‌రూరల్: స్వాతంత్య్రం సాధించేందుకు మహనీయులు చేసిన పోరాటాలు, త్యాగాలు మరువలేనివని కలెక్టర్ వరుణ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా జిల్లాలోని వివిధ మండలాల్లో సేకరించిన మట్టిని సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ కోఆర్డినేటర్ కిరణ్‌కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇక్కడ సేకరించిన మట్టిని ఢిల్లీ తీసుకెళ్తామన్నారు. స్వాతంత్య్రం కోసం ప్రాణత్యాగం చేసిన వీరులను గుర్తు చేసుకుంటూ దేశాన్ని ఒక్కటిగా చూపేందుకు ఈ కార్యక్రమం ఉద్దేశించబడిందన్నారు. 30 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. అనంతరం అధికారులతో ప్రతిజ్ఞ చేశారు. డీఆర్డీవో విజయలక్ష్మి,


ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్, అధికారులు

డీపీఆర్‌వో తిరుమల, డీఎం శోభ తదితరులున్నారు.
గృహలక్ష్మి సర్వే పరిశీలన..
నిర్మల్‌రూరల్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో కలెక్టర్ వరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో గృహలక్ష్మి దరఖాస్తుల సర్వే నిర్వహించారు. దరఖాస్తుదారుల ఇంటింటికి వెళ్లి వివరాలు పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సాయిరాం, సర్పంచ్ గంగాధర్, పంచాయతీ సెక్రెటరీ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు చెక్కులు పంపిణీ

ముధోల్: రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులవృత్తులకు అందించే రూ.లక్ష రుణసాయం చెక్కులను సోమవారం ఎంపీపీ అయేషా అఫ్రోజ్‌ఖాన్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ముధోల్‌లోని ఎంపీపీ కార్యాలయంలో మొదటి విడతలో 36 మంది బీసీలకు రూ.లక్ష చొప్పున చెక్కులు అందించారు. విడతల వారిగా అర్హులందరికీ ఇస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులున్నారు.
భైంసారూరల్: బీసీలకు అందించే రూ.లక్ష రుణం సాయం చెక్కులను మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ కల్పన అందజేశారు. ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున 47 మందికి చెక్కులు అందించారు. ఎంపీడీఓ గోపాలకృష్ణారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు ఉన్నారు.


ముధోల్ : చెక్కులు అందిస్తున్న ఎంపీపీ అయేషా

నర్సాపూర్(జి): ఎంపీపీ కార్యాలయ ఆవరణలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 10 మందికి రూ.లక్ష చొప్పున చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వనజ, వైస్‌ఎంపీపీ మ్యాదరి లక్ష్మి, సర్పంచ్ రాంరెడ్డి, ఎంపీటీసీ మల్లేష్, కొంద్ర రమేశ్, గంగారెడ్డి, ఎంపీఓ శ్రీనివాస్‌గౌడ్, ఫసి తదితరులు పాల్గొన్నారు.

'మంత్రి తలసానిపై చర్య తీసుకోవాలి'

ముధోల్: భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్ బాబును నెట్టేసి చెంపపై కొట్టిన మంత్రి తలసానిపై చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంత్రి అనుచిత ప్రవర్తనను ఖండిస్తూ సోమవారం ముధోల్‌లో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు వెంటాపూర్ రాజేందర్, విజేష్, ధూమా నాయక్, సత్తయ్యగౌడ్ తదితరులున్నారు.
కుభీర్: హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్‌బాబును నెట్టివేసిన మంత్రి తలసాని శ్రీనివాస్‌పై చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘం నాయకులు, ఉద్యమ


ముధోల్‌లో రోడ్డుపై బైఠాయించిన నాయకులు

కారులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం వారు సమావేశమై మాట్లాడారు. మాజీ జెడ్పీటీసీ చవాన్ శంకర్, నాయకులు పిరాజీ, విజయ్, శ్యాంరావ్, సర్పంచ్ శంకర్, రతన్, సుధామ్ తదితరులు ఉన్నారు.

ట్రిపుల్‌ఐటీలో సైబర్ సెక్యూరిటీపై అవగాహన

భైంసా: బాసర ట్రిపుల్‌ఐటీలో ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఇంట్రడక్షన్ ప్రోగ్రాంలో భాగంగా సైబర్ క్రైమ్, సైబర్ సెక్యూరిటీపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వీసీ వెంకటరమణ, నిపుణులు డాక్టర్ శ్రీరామ్ బిరుదవోలు, భానుమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు నూతన సాఫ్ట్‌వేర్‌పై అవగాహన ఉండాలని సూచించారు. ఆన్‌లైన్‌లో, సోషల్ మీడియా ఖాతాల్లో వచ్చిన పోస్టులను షేర్ చేయొద్దన్నారు. ఇంటర్నెట్ వినియోగంతో కలిగే నష్టాలు అధికంగానే ఉంటాయని ఈ విషయాన్ని విద్యార్థులు గుర్తించాలన్నారు. సమన్వయకర్త హారీఫ్‌అలీ, పీఆర్‌ఓ డా.విజయ్‌కుమార్, సెక్యూరిటీ ఆఫీస్ సీఐ రాకేశ్, ఉద్యోగస్తులు, తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న నిపుణులు

పాపహరేశ్వరాలయానికి పోటెత్తిన భక్తులు

దిలావర్‌పూర్: మండలంలోని శ్రీమాతాన్నపూర్ణ పాపహరేశ్వరాలయానికి శ్రావణ సోమవారం సందర్భంగా భక్తులు పోటెత్తారు. ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. తెల్లవారు జామున స్వామివారికి ఆలయ అర్చకులు ప్రత్యేక అభిషేకపూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే మాతాన్నపూర్ణేశ్వరీదేవి చెంత మహిళలు కుంకుమార్చన పూజలు చేశారు. జిల్లా భక్తులతోపాటు నిజామాబాద్, హైదరాబాద్, మహారాష్ట్ర నుంచి కూడా భక్తులు తరలివచ్చారు. దిలావర్‌పూర్‌లోని ప్రాచీన ఏకనాథుల ఆలయంలో శ్రావణ సోమవారం సందర్భంగా భక్తులు పూజలు చేశారు. శ్రీమాతాన్నపూర్ణ పాపహేశ్వరాలయానికి ఆర్టీసీ సోమవారం ప్రత్యేక బస్సును నడిపింది. నిర్మల్ నుంచి ఆలయం వరకు రూ.30 టికెట్‌తో బస్సు ప్రారంభించినట్లు ఆర్టీసీ అధికారులు వెల్లడించారు.

'కార్యకర్తలు సమన్వయంతో పనిచేయండి'

- ప్రవాస యోజన కార్యక్రమంలో మహారాష్ట్ర బీజేపీ ఎమ్మెల్యేలు
- కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచన

కుభీర్: ఎన్నికల వేళ బీజేపీ కార్యకర్తలు సమన్వయంతో పని చేస్తూ కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మహారాష్ట్రలోని నయాగావ్ ఎమ్మెల్యే పవార్ రాజేశ్ పేర్కొన్నారు. ప్రవాస యోజన కార్యక్రమంలో భాగంగా మండలంలోని కుభీర్, దొడర్నాలో పర్యటించిన బీజేపీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా పలువురి అభిప్రాయాలు నమోదు చేసుకున్నారు. పెద్ద నాయకుల మధ్య సమన్వయం ఉండేలా చూడాలని.. ఎమ్మెల్యే టికెట్‌ను ముందుగానే ప్రకటించాలని పలువురు కార్యకర్తలు కోరారు. వారి వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి పి.గంగాధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాడేవార్ సాయినాథ్, బి.గంగాశేఖర్, లింబాంద్రి ఉన్నారు.


వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే రాజేశ్‌పవార్

భైంసారూరల్: భైంసా పట్టణంలో బీజేపీ నాయకులతో కలిసి మహారాష్ట్రలోని నయాగావ్ ఎమ్మెల్యే రాజేశ్‌పవార్ పర్యటించారు. కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందని.. కార్యకర్తలు పార్టీ ఆదేశాలకు కట్టుబడి ఉండాలన్నారు. పట్టణంలోని మండల విద్యా విలీన కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడి దివ్యాంగులైన పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. వారి వెంట బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రమాదేవి, అసెంబ్లీ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.
వచ్చే ఎన్నికల్లో బీజేపీదే అధికారం..
ఖానాపూర్: వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని మహారాష్ట్రలోని ముకేర్ ఎమ్మెల్యే తుషార్ రాథోడ్, ఆదిలాబాద్ మాజీ ఎంపీ రమేశ్ రాథోడ్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఎల్‌ఆర్ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో ప్రవాస్ యోజనలో భాగంగా ఏర్పాటు చేసిన పార్టీ సమావేశానికి హాజరై మాట్లాడారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బూత్ స్థాయిలో కార్యకర్తలను సన్నద్ధం చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ పడాల రాజశేఖర్, పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు ప్రకాశ్, సంతోష్, సోషల్ మీడియా అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, బుచ్చన్న, రాము, రమేశ్ తదితరులు ఉన్నారు.

ముధోల్ టికెట్ కేటాయింపుపై సంబురాలు

ముధోల్: ముధోల్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మరోసారి విఠల్‌రెడ్డికి కేటాయించడంతో ఆ పార్టీ నాయకులు సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్, వైస్ ఎంపీపీ లావణ్య రవీందర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.
కుంటాల: విఠల్‌రెడ్డికే మళ్లీ బీఆర్‌ఎస్ టికెట్ ఖరారు కావడంతో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ పడకంటి దత్తాద్రి, జెడ్పీటీసీ గంగామణి బుచ్చన్న, గజ్జారాం, కనీస్ ఫాతిమా, అనిల్, గోపాల్, రాజు పాల్గొన్నారు.
కుభీర్: జి.విఠల్‌రెడ్డికి బీఆర్‌ఎస్ టికెట్ కేటాయించడంపై కుభీర్‌లోని వివేకానంద చౌక్‌లో ఆ పార్టీ నాయకులు సంబురాలు చేసుకున్నారు. బీఆర్‌ఎస్ జిల్లా కార్యదర్శి రాజేశ్వర్, అనిల్, చవాన్ శంకర్, పిరాజీ, పెద్ద సాయినాథ్ తదితరులు ఉన్నారు.
తానూరు: మండల కేంద్రంలోని అంబేద్కర్‌చౌక్ వద్ద బీఆర్‌ఎస్ నాయకులు సంబురాలు చేసుకున్నారు. మాజీ ఎంపీపీ బాశెట్టి రాజన్న, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పోతారెడ్డి తదితరులు ఉన్నారు.
లోకేశ్వరం: మండల కేంద్రంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు, భగత్‌సింగ్ చౌరస్తాలో టపాసులు కాల్చి బీఆర్‌ఎస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. జెడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, మామిడి నారాయణ్‌రెడ్డి, రత్నాకర్‌రావు, కపిల్, శ్యాంసుందర్, అనిల్, బండి ప్రశాంత్, ముత్తగౌడ్, సుదర్శన్‌రెడ్డి తదితరులున్నారు.


కుభీర్‌లో టపాసులు కాలుస్తున్న నాయకులు

భైంసా: ముధోల్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా విఠల్‌రెడ్డి పేరు ప్రకటించడంతో ఆ పార్టీ నాయకులు బాసరలో సంబరాలు చేసుకున్నారు. బాసర బస్టాండ్ వద్ద టపాసులు కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. భైంసా బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం బీఆర్‌ఎస్ శ్రేణులు ప్రధాన రోడ్డుపై సంబురాలు చేసుకున్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల టికెట్ సంబురాలు

నిర్మల్‌టౌన్: నిర్మల్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే టికెట్‌ను మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డికి ప్రకటించినందుకు హ్యాట్రిక్ విజయం సాధించి చూపిస్తామని మున్సిపల్ చైర్మన్, మాజీ చైర్మన్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ఈశ్వర్, అప్పల గణేష్, రాము ధీమా వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయం నుంచి పురవీధుల గుండా బీఆర్‌ఎస్ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల చౌరస్తా వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. డీసీసీబీ చైర్మన్ రాంకిషన్‌రెడ్డి, ఎంపీపీ రామేశ్వర్‌రెడ్డి, ఎఫ్‌ఎస్‌సీఎస్ చైర్మన్ రాజేందర్, చిలుక రమణ పాల్గొన్నారు.
మంత్రికి స్వాగతం..
నిర్మల్‌టౌన్: బీఆర్‌ఎస్ టికెట్ కేటాయించిన తర్వాత సోమవారం సాయంత్రం మంత్రి నిర్మల్‌కు చేరుకోగా బీఆర్‌ఎస్ నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో ఎమ్మెల్యేలు విఠల్‌రెడ్డి, ఆత్రం సక్కు, ఎమ్మెల్సీ దండే విఠల్, ఖానాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి జాన్సన్ మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.


మంత్రిని సన్మానిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఖానాపూర్ అభివృద్ధికి కృషి: జాన్సన్‌నాయక్
ఖానాపూర్: బీఆర్‌ఎస్ పార్టీని బలోపేతం చేయడంతోపాటు ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని బీఆర్‌ఎస్ అభ్యర్థి భూక్య జాన్సన్‌నాయక్ తెలిపారు. సోమవారం ఖానాపూర్‌కు చేరుకుని మాట్లాడారు. అభ్యర్థిగా అవకాశం కల్పించిన సీఎం కేసీఆర్‌తోపాటు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.
ఖానాపూర్: బీఆర్‌ఎస్ ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా జాన్సన్‌నాయక్‌ను ప్రకటించడంతో ఖానాపూర్‌లో జాన్సన్‌నాయక్ యువసేన, బీఆర్‌ఎస్ నాయకులు సంబురాలు చేసుకున్నారు. పట్టణంలోని జాన్సన్ నివాసం నుంచి ఎన్టీఆర్ చౌరస్తా, జగన్నాథ్ చౌరస్తా మీదుగా పట్టణంలోని ప్రధాన వీధుల గుండా డీజే, డప్పు చప్పుళ్ల మధ్య ర్యాలీ నిర్వహించారు.


జాన్సన్ నాయక్‌కు టికెట్ కేటాయించడంపై కడెంలో బీఆర్‌ఎస్ నాయకుల సంబురాలు

కడెం: బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా భూక్య జాన్సన్ నాయక్‌ను ప్రకటించడంతో మండల కేంద్రంలో ఆయన వర్గం నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణతల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ అలెగ్జాండర్, స్టీఫెన్, వేణుగోపాల్, సర్పంచ్‌లు శ్రీకాంత్ యాదవ్, రాముగౌడ్, ఎంపీటీసీ రమేశ్, నాయకులు లక్ష్మణ్, లచ్చన్న తదితరులు ఉన్నారు.
దస్తురాబాద్: ఖానాపూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా భూక్య జాన్సన్ నాయక్‌ను సీఎం కేసీఆర్ ప్రకటించడంతో దస్తురాబాద్‌లో బీఆర్‌ఎస్ నాయకులుసంబరాలు చేసుకున్నారు. టపాసులు కాల్చి బైక్ ర్యాలీ నిర్వహించారు. రాజనర్సయ్య, గోపి, సుధాకర్, శంకర్, రాజన్న, రాము పాల్గొన్నారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

నిర్మల్ రూరల్: ప్రధానోపాధ్యాయులు వారికి అందించే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని డీఈవో రవీందర్‌రెడ్డి సూచించారు. జిల్లా కేంద్రంలోని పంచశీల్ బీఈడీ కాలేజీలో ప్రధానోపాధ్యాయులకు సోమవారం 'ఉన్నతి 'శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణను ప్రారంభించిన అనంతరం డీఈవో మాట్లాడారు. మూడు రోజులు శిక్షణ కొనసాగుతుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు, కస్తూరిబా పాఠశాల స్పెషల్ ఆఫీసర్లు సద్వినియోగం చేసుకుని తమ పాఠశాలలోని ఉపాధ్యాయులకు మార్గదర్శనం చేయాలన్నారు. ఉన్నత పాఠశాలలో గుణాత్మక విద్య కోసం విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు పెంపొందించడం, అభ్యసన ఫలితాలను రాబట్టడం కోసం ప్రతిష్టాత్మకంగా ఈ శిక్షణను చేపట్టిందన్నా రు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. శిక్షణలో రిసోర్స్‌పర్సన్లు నర్సయ్య, సలోమీ కరుణ, వాణి, ముత్యం, ఫహీం, నారాయణవర్మ, ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.